కథ

# కాలం నవ్వుకున్న వేళ...

ఆరోజంతా దిక్కుతోచనట్లుగా ఇంటి పట్టునే ఉండిపోయాడు రామనాథం. బయటకు ముఖం చూపాలంటేనే చచ్చేంత సిగ్గుగా ఉంది తనికి. నలుగురూ తన గూర్చి ఎంత హీనంగా చెప్పుకొంటారో, ఎంత హేళన చేసి మాట్లాడతారో అన్న భయం రామనాథాన్ని పీడిస్తూ ఉంది.

పెద్దకొడుకు సుందరానికి చూస్తుండగానే ముప్పై అయిదు సంవత్సరాలు గడిచిపోయాయి. చిన్నకొడుకు నారాయణ కూడా మూడు పదుల వయసు పూర్తిచేశాడు. అయితే వీళ్ళిద్దర్లో ఏ ఒక్కణ్ణీ ఓ ఇంటివాణ్ణి చేయలేక పోయిన తండ్రిబ్రతుకు తనది.

చూసిన ఏ సంబంధమైనా తన స్థాయికి అందనిదిగానే ఉండిపోయింది. మార్కెట్‌లో ఆడపిల్లలు అరుదైపోయారు. వాళ్ళ కట్నం రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి తప్ప, తనలాంటి వాళ్ళు అందుకొనేట్లుగా లేవు.

ఆడపిల్లల తల్లిదండ్రుల అలవిమాలిన డిమాండ్లకు తట్టుకోలేకే పెద్దవాడు సుందరానికి కూడా వివాహం చేయలేకపోయాడు తాను. కన్యల రేట్లు చుక్కల్లోనే మజిలీ చేస్తున్నాయి తప్ప, కనీసం మబ్బుల దాకానైనా దిగిరానందుకు రామనాథం మస్తిష్కం వేడెక్కిన నిప్పుల కొలిమే అయింది. ఇవేవీ పట్టనికాలం మరికొంత పరుగుతీసింది.

జగన్నాథం కడగొట్టు కూతురు సరళ. వివాహానికి ఎదిగి వచ్చిందని తెల్సి, సుందరానికి ఆ సంబంధం ఖాయం చేయాలని ఆశపడ్డాడు, కాదు ఆరాటపడ్డాడు. అయిన వాళ్ళ ద్వారా, కానివాళ్ళ ద్వారా వీలైనన్ని ప్రయత్నాలూ జేశాడు. పిల్ల నలుపు, ఒక కాలేమో అవుటు, వీటన్నింటికీ తోడు మరో ఆభరణం నత్తి. ఇన్ని సలక్షణాలతో ఉన్న సరళైనా కోడలుగా తన గడప తొక్కకపోతుందా అని ఆరాటపడిపోయిన రామనాథానికి మరోమారు ఆశాభంగమే ఎదురైంది. ఆ పాటి పిల్ల కట్నం డిమాండ్ కూడా పదిహేను లక్షలు. వేయి తగ్గినా ఒప్పుకొనేది లేదని భీష్మించుక్కూర్చున్నాడుట జగన్నాథం.

పది లక్షలకు దిగి రమ్మని రామనాథం ఎంతగానో ప్రాధేయపడ్డాడు. పాదాలవద్ద ప్రణమిల్లాడు. ఒక్క మెట్టైనా దిగిరాకపోవటమటుంచి, అవమానబాణం దెబ్బతిన్న బెబ్బులిలా గావుకేకలు పెట్టాడు జగన్నాథం. ఆ గాండ్రింపులకు మగపిల్లల తండ్రైన రామనాథం బిక్కచచ్చిపోయాడు.

కనలేమో కరువైపోతున్నారు. అరకొరగా అక్కడక్కడా దర్శనమిస్తున్న వాళ్ళను కోడళ్ళుగా కొనుక్కు తెచ్చుకొనే స్తోమతేమో తనకు లేదు.

రామనాథం తలపట్టుకొన్నాడు. ఆనాడెప్పుడో, పౌరాణిక, చారిత్రక కాలాల్లో యువతీ యువకులు తమకు తాముగా వివాహాలు చేసుకొనే వారట! తలిదండ్రుల ప్రమేయమేలేని స్వయంవర వివాహాలు అవి.

ఆ రోజులు మళ్ళీ వస్తే ఎంత బాగుండును. రామనాథం మనసులో ఆశల మిణుగురులు.

రామనాథాన్ని జాలిగా, లాలనగా చూస్తే సాగిపోయింది కాలం.

''ఈ అనర్థానికంతటికీ మీరే కారణం. వద్దు, వద్దంటూ నేనెంత మొత్తుకొంటున్నా, మొరపెట్టుకొన్నా ఆనాడు విన్నారా మీరు? మీ తొందరపాటు వల్ల ఎన్ని అవస్థలెదుర్కొంటున్నామో చూడండి. చేసిన పాపం కట్టికుడుపుతుందంటారు. ఈ మగపిల్లలిద్దరికీ అసలు పెళ్ళిళ్ళయోగం ఉందో లేదో!'' భార్య జానకి మాటలు రామనాథాన్ని మరింతగా క్రుంగదీశాయి.

అతని ఆలోచనలు గతాన్ని కెలుకుతున్నాయి.

ఆనాడెంత అమానుషంగా ప్రవర్తించాడు తాను? స్కానింగ్ టెస్ట్‌లో ఆమె గర్భంలో ఉన్నది ఆడ శిశువని తెలియగానే తానెంత కిరాతకంగా ప్రవర్తించాడు? జానకి వద్దు కూడదంటున్నా, కళ్ళనీళ్ళు పెట్టుకొంటున్నా తను కనికరం చూపలేదు సరికదా, గర్భస్రావం చేయించిందాకా పట్టు విడిచాడా? మరుసటి సంవత్సరమూ అంతే. ఆడపిల్లలపై తనకు ప్రేమానురాగాలు లేకకాదు. వేలకు వేలు కట్నమిచ్చి ఆడపిల్లలకు వివాహాలు జరిపించే స్తోమత తనకు లేదనీ, ఆ అవస్థలు తనకు రాగూడదనీ ఆలోచించే అట్లా వ్యవహరించటం జరిగింది.

ఆ తర్వాత వరుసగా జానకి జన్మనిచ్చిన ఇరువురుకొడుకుల్ని చూసి తానెంతగా మురిసిపోయాడు!

కట్నాల రూపంలో కొడుకులిద్దరూ లక్షలకు లక్షలు ధనం తెస్తారనీ, ఆ డబ్బుతో ఏ చీకూ చింతా లేకుండా జీవితమంతా నిర్విచారంగా గడిపి వేయవచ్చనీ, సుఖశాంతులతో కాలం వెళ్ళదీయవచ్చనీ..ఎన్ని గాలిమేడల పథకాలు తనవి?

వాస్తవంలో ఎంత వైరుధ్యం? ఇరవయ్యేళ్ళలో ఆచారాలు కుడిఎడమై, ఎన్ని ఊహాతీత మార్పులు సంభవించెనే! వరకట్నం రూపం మార్చుకొని, మళ్ళీ కన్యాశుల్కంగా జీవనరంగం పైకి వచ్చింది. కన్నుమూసి తెరిచేంతలో సాంప్రదాయాలు తారుమారైనాయి. పెళ్ళిళ్ళ మార్కెట్ ఆడపిల్లల హస్తగతమైపోయింది. కట్నాల త్రాసులో ఆడపిల్లలు లక్షలకు లక్షలు బరువుతూగసాగారు ప్రస్తుతం. ముప్పై సంవత్సరాల క్రితం వరకట్నాల తాకిడికి తట్టుకోలేక, గర్భంలో ఉన్నది ఆడశిశువుగా నిర్ధారణ అయిన వెంటనే, పోటీలుపడి గర్భస్రావాలు చేయించుకొన్న దాని ఫలితమే నేడీ కన్యలకు కరువు.

ఈ విషాద నాటకంలో తానూ ఒక ప్రధాన పాత్రధారే.

★★★

రోహిణీ మాసపు ఎండలు.

ఊరూవాడా నిప్పుల కొలిమిలా భగ్గుమంటూ ఉంది. మలమలమాడ్చే ఆ ఎండల్లో ఓ మధ్యాహ్న సమయంలో 'కన్యాశుల్కం నశించాలి', 'కన్యాశుల్క దురాచారం నాగరిక సమాజానికి తలవంపులు', 'కన్యలారా కట్నం డబ్బుకు కక్కుర్తి పడకండి', 'తల్లిదండ్రులారా అమ్మాయిలను అమ్ముకోకండి', 'మనసిచ్చిన మగవాడే మగువకు కట్నం', 'కన్యలారా కట్నంపై ఆశవీడండి, ప్రగతికి తోడ్పడండి', నినాదాలు వీధుల్లో హోరెత్తిపోతున్నాయి.

'అభ్యుదయ అవివాహిత యువక సంఘం' వారు జరుపుతున్న ప్రదర్శన తాలూకు నినాదాలివి. ఎండలకు భయపడి ఇళ్ళల్లోనే మగ్గిపోతున్న గృహస్థులు కొందరు గడపలోకి వచ్చి ఆ వింత ప్రదర్శనను కళ్ళప్పగించి చూడసాగారు.

'మీకీశాస్తి జరగాల్సిందే' అన్నట్లు ప్రదర్శకుల వైపు అసహనంగా గృహిణులు చూస్తుంటే, పెళ్ళీడుకొచ్చిన ఆడపిల్లలకు మాత్రం చెప్పలేనంత వినోదం కల్గించిందీ ప్రదర్శన. ఈ ఆడపిల్లల చిద్విలాసాలు, చిరునవ్వులు చూస్తున్నకొద్దీ, ప్రదర్శనలోని యువకులకు చిర్రెత్తుకొచ్చింది.

వీధిలోని సందడి విని గడపలోకి వచ్చారు జానకీ, రామనాథంలు. 'కన్యాశుల్కం నశించాలి' అన్న అట్టముక్కను పట్టుకొని ప్రదర్శన ముందు వరుసలో నినాదాలిస్తూ నడుస్తున్న పెద్దకొడుకు సుందరాన్ని చూసిన రామనాథం గుండె ఒక్కసారిగా గతుక్కుమంది. నిశ్చేష్టుడై గుడ్లప్పగించి కొడుకువైపే చూస్తుండిపోయాడు క్షణకాలం. తేరుకొన్న రామనాథం ఒక్క దూకులో సుందరాన్ని సమీపించాడు. రానురానని సందరం గింజుకొంటున్నా లక్ష్యపెట్టక, రెక్కపుచ్చుకొని ఇంటివైపునకు గుంజుకు రాసాగాడు రామనాథం.

ఈ తండ్రీ కొడుకుల పెనుగులాటను గమనించిన ప్రదర్శనలోని యువకులు కొందరు ముందుకు తోసుకువచ్చి రామనాథాన్ని అడ్డుకొన్నారు. ఆగ్రహోదగ్రుడైపోయాడు రామనాథం. అడ్డగిస్తున్న యువకుల్ని ఓ చేత్తో

నెట్టివేస్తూ, మరో చేత్తో సుందరాన్ని ఇంటికి ఈడ్చుకు వచ్చాడు రామనాథం.

ఈ హఠాత్పరిణామానికి ఖంగు తిన్న యువకులు, తెప్పరిల్లి మరింత బిగ్గరగా నినాదాలు చేస్తూ, రామనాథం ఇంటిముందే తిష్టవేశారు. 'వయసొచ్చిన కొడుకులపై తండ్రుల జులుం నశించాలి' 'యువకుల స్వేచ్ఛనరికట్టే తండ్రుల ఆగడాలు సహించం' వంటి నినాదాలు రామనాథం ఇంటి చుట్టూ మారుమ్రోగి పోతున్నాయి.


ఎంతగా నినాదాలిస్తూ మొత్తుకొంటున్నా రామ

గుమ్మం తలొంచుకొని చేసుకొంటూ, బుద్ధిగా ఇంటి పట్టునే ఉండిపో నాయనా..మా కన్నువి కదూ'' లాలింపుగా జానకి

కాలం తీరే

దూరమైపోయిందనుకొన్న సంబంధం దానంతటదే రామనాథం గుమ్మం వెతుక్కొంటూ వచ్చింది.

నిప్పులు కక్కే ఎండలో నినాదాలిస్తూ, ప్రదర్శన జరుపుతున్న సుందరం దీన వదనాన్ని సరళ చూసిం




దట. ఆమె హృదయం జాలితో ద్రవించిపోయిందట, తాను పెళ్ళంటూ చేసుకొంటే, సుందరాన్ని తప్ప మరొకరి ముఖమైనా చూడనని పంతం గూడా పట్టిందట. కట్నం డబ్బులపై పట్టుబట్టకుండా సుందరాన్నే తనకు ముడిపెట్టమని తండ్రి పై పోరు గూడా సల్పిందట సరళ.

నాథం ఇంటి ద్వారాలు తెరుచుకోకపోవటంతో, అసంతృప్తి చెందిన యువకులు, పెద్దపెట్టున నిరసన తెలియజేస్తూ ముందుకు సాగిపోయారు.


''ఎంత అవమానం..ఎంత అప్రతిష్ట...పెళ్ళికాని పిల్లవాడివి..సిగ్గూ ఎగ్గూ విడిచి నినాదాలిస్తూ బజారున పడతావా? ఇంత బరితెగించినవాడికి పిల్లనెవరిస్తారు? కాలు బయటకుపెట్టావంటే విరగ్గొట్టి కూర్చోబెడతాను జాగ్రత్త'' సుందరంపై చిందులు తొక్కుతున్నాడు రామనాథం.

''ఇటువంటి అఘాయిత్యపు పనులు చేయకురా నాయనా.., ఉన్న పరువుకాస్తా గంగలో కల్సిపోతుంది. ఆపై ఏ నుయ్యో గొయ్యో చూసుకోవటం మినహా గత్యంతరం ఉండదు నాకు'' అంది జానకి.

''ఇంతకీ నేను చేసిన నేరమేమిటి? కన్యాశుల్కం నశించాలంటూ ప్రదర్శన చేయటం తప్పా?'' పౌరుషంగా తల్లిని ప్రశ్నించాడు సుందరం.

''నోర్మూసుకో..వీధిని పడింది చాలక ఇంకా వాదన కూడా చేస్తున్నావా?'' కస్సుమన్నాడు రామనాథం.

''నీవిట్లా బజారున పడితే, నీకూ, నీతోపాటూ నీ తమ్ముడికీ ఎవరూ పిల్లనివ్వర్రా నాయనా..అట్లా జరిగితే మన వంశమే మీతో అంతరించిపోతుంది. నీ ఉద్యో



వేరు. వడగాడ్పుల తోపాటు, వసంత సమీరాల్నీ, కష్టాల కషాయంతోపాటు, సుఖాల సుధా బిందువుల్ని కూడా అప్పుడప్పుడు మనుషుల కందించిపోవటం దాని నైజం.

సుందరం జరిపిన ప్రదర్శన, చేసిన నినాదాలు చివరకు మంచి ఫలితానికే దారితీసినై. కొడుకు పెళ్ళి చేయలేకపోయానే అని కుమిలిపోతున్న రామనాథం బ్రతుకులో అనుకోని వరాల్నే కురిపించినై.

కూతురు పంతం తెల్సిన జగన్నాథం ఆమె ఇష్టానుసారమే సుందరంను అల్లుడుగా చేసికోవటానికి రామనాథం ఇంటికి స్వయంగా వచ్చి ఈ విషయాలన్నీ వెల్లడించటం జరిగింది.

రామనాథం మనసు సంతోషంతో తెర్లిపోయింది.

''జగన్నాథంగారూ..మగపిల్లల తండ్రినైనందున, నాణెం మీది కట్నం బొమ్మ ఎప్పుడూ నావైపే ఉంటుందని ఆశపడ్డాను ఆనాడు. కాలగమనంలో ఆ బొమ్మ ఆడపిల్లల తండ్రులవైపు మళ్ళటంతో భంగపడిపోయానీనాడు. బొమ్మ ఉన్నవైపే గదా ఏ డిమాండైనా! మీతో వియ్యమందబోతున్నందుకు చెప్పలేనంత ఆనందంగా ఉంది నాకు. మీవంటి ఔదార్యంగల వ్యక్తికి అల్లుడు కాబోవటం మా సుందరం అదృష్టం..'' జగన్నాథం రెండు చేతులూ పట్టుకుని కృతజ్ఞతా భావం వెల్లడించాడు రామనాథం. ఇంత కాలానికి కొడుకు సుందరానికి వివాహయోగం పట్టినందుకు జానకి సంతోషంతో వివశురాలే అయింది.

ఒక్కక్షణం ఈ దృశ్యాన్ని చూసి ముసిముసిగా నవ్వుకొంటూ ముందుకు సాగింది కాలం.

★

**డాక్టర్ పి.వి. రమణ**